ప్రజాశక్తి

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కాని పనులు.. రాని పన్నులు..

- లబ్ధిదార్లకు నేటికీ దక్కని టిడ్కో గృహాలు
- రూ.8 కోట్లకు పైగా హోర్డింగ్ బకాయిలు
- నేడు గుంటూరు కౌన్సిల్ భేటీ
- నగరంలోని పలు సమస్యలు, అంశాలపై ప్రశ్నించనున్న కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలకసంస్థ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. కౌన్సిల్ హాలులో మరమ్మతులు జరుగుతుండటంతో రెండో అంతస్తులోని ఇంజినీరింగ్ విభాగం సమావేశ మందిరంలో సాధారణ సమావేశం నిర్వహిస్తారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షతన జరగనున్న సమావేశంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మేయర్, డిప్యూటీ మేయర్‌లు, కార్పొరేటర్లు పాల్గొని పలు అంశాలపై ప్రశ్నించనున్నారు.

ఎజెండాలో ఉన్న సమాచారం ప్రకారం నగరంలో ఆర్‌యూబి, ఆరోబీలకు సంబంధించి అంశాలు, అక్రమ లే అవుట్‌లు, డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్‌ల కేటాయింపు, ఖాళీ స్థలాల కబ్జా, హోర్డింగ్‌ల ద్వారా రావాల్సిన ఆదాయం రాబట్టలేకపోవడంపై చర్చించే అవకాశం ఉంది. వివిధ విభాగాల్లో అవినీతి, అక్రమాలనూ ప్రస్తావించి ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రధానంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో హోర్డింగ్‌ల ద్వారా రూ.9.38 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం రూ.1.16 కోట్లు వసూలు చేశారు. ఇంకా రూ.8.22 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఇంజినీరింగ్ విభాగంలో 1100 మంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నా సేవల్లో లోపాలు ఉన్నాయని వీటిపై చర్చ జరిగే అవకాశంఉంది. నగరంలోని వివిధ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి, శానిటేషన్, కుక్కల బెడద, అక్రమ నిర్మాణాలు, రిజర్వుడు స్థలాలు కబ్జా చేయడం, పార్కులు, వీధి దీపాల నిర్వహణపై కూడా కార్పొరేటర్లు ప్రశ్నలు సంధించనున్నారు.

శివారు గ్రామాల్లో తాగునీటి సమస్య, వీధీ దీపాలు, ఇతర అంశాలపై ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ప్రస్తావించనున్నారు. ప్రధానంగా గోరంట్ల కొండపై నిర్మిస్తున్న రిజర్వాయర్ నిర్మాణం ఇంత

▶ 2లో

బాధితులతో మాట్లాడుతున్న నగర కార్యదర్శి నళినీకాంత్, ఇతర నాయకులు

జున్నుషాహిద్ నగర్ బాధితులకు సిపిఎం పరామర్శ

నష్టపరిహారంపై కార్పొరేషన్ స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు

జున్నుషాహిద్ నగర్ బాధితులకు కార్పొరేషన్ అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని సిపిఎం గుంటూరు నగర కార్యదర్శి కె.నళినీకాంత్ డిమాండ్ చేశారు. పొన్నూరు రోడ్డులోని జున్ను షాహిద్ నగర్లో ఇళ్లు తొలగించిన ప్రాంతాన్ని సిపిఎం ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా నళినీకాంత్ మాట్లాడుతూ నగరంలోని జున్ను షాహిద్ నగర్‌లో యుజిడి పైపులైన్ మరమ్మతుల కోసం జిఎంసి అధికారులు ఇళ్లను తొలగించడంతో నాలుగు కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. బాధితులకు నష్ట పరిహారం ఇవ్వకుండా కార్పొరేషన్ అధికారులు వార్డు సచివాలయ సిబ్బందితో కాలనీలోని మిగిలిన ఇళ్లనూ ఖాళీ చేయించాలని నోటీసులు ఇవ్వటం సరికాదన్నారు. పైప్‌లైన్ పనుల నిర్వహణలో భాగంగా కార్పొరేషన్ అధికారులు తక్షణ పరిహారం చెల్లించకుండా ఇళ్లను తొలగించడం అన్యాయమన్నారు. ఇళ్లను కోల్పోతున్న బాధితులకు తక్షణమే

▶ 2లో

2 లో

నిలకడగా మిర్చి ధరలు

యార్డులో కొనసాగుతున్న రద్దీ

ఉగాదికి జగనన్న కాలనీల్లో గృహప్రవేశాలు

అధికారులతో సమీక్షలో గుంటూరు జిల్లా కలెక్టర్

ఇలా రండి.. అలా వెళ్లండి..

- కోటప్పకొండ తిరునాళ్లకు వాహన రాకపోకలు, దర్శనంపై పల్నాడు జిల్లా ఎస్పీ సూచనలు
- పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - నరసరావుపేట

మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

తిరునాళ్ల నేపథ్యంలో కోటప్పకొండకు రావడానికి, వెళ్లడానికి వేర్వేరుగా మార్గాలను ఏర్పాటు చేశామని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. వాహన రాకపోకల విషయంలో సందర్శకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దర్శనానికి కాలినడకన వెళ్లేవారిని ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ ఘాట్ రోడ్డులో అనుమతించరని అన్నారు. విఐపి పాసులున్న వారు నరసరావుపేట వైపు నుంచి పెట్లూరివారిపాలెం మీదుగా ఘాట్ రోడ్డులో వాహనాల

▶ 2లో

సందర్శకులకు సకల ఏర్పాట్లు

- రూ.5.10 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి
- కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై పల్నాడు కలెక్టర్‌తో కలిసి పరిశీలన

8 లో

20వ తేదీ నుండి సమ్మెలోకి

- ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రకటన
- సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని వ్యవసాయ పరిశోధన స్థానం ఎదుట నిరసన తెలియజేస్తున్న కార్మికులు

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములు, కృషి విజ్ఞాన కేంద్రాలు, తదితరచోట్ల పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించనందున ఈనెల 20వ తేదీ నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, లాం ఫారం కమిటీ అధ్యక్షులు నామతోటి రాణి తెలిపారు. గురువారం లాంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వద్ద జరిగిన నిరసనలో ఆమె మాట్లాడారు. 25 ఏళ్ల నుండి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కాంట్రాక్టు లేబర్‌గా పనిచేస్తున్న అధికారుల వద్ద ఎలాంటి గుర్తింపూ లేదని, ఇపిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా అమలు కావట్లేదన్నారు. సమస్యల పరిష్కారం గురించి అధికారులను అడిగితే మాకు సంబంధం లేదు, మీ కాంట్రాక్టర్‌ని అడగండి.. అంటున్నారని వాపోయారు. జనవరి 31న వర్సిటీ రిజిస్ట్రార్‌కు సమ్మెనోటీసు ఇచ్చినా స్పందన లేదని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, తదితర చోట్ల పని చేస్తున్న కాంట్రాక్టు లేబర్ సమ్మెలోకి వెళుతున్నామని ప్రకటించారు. కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలోని ఎడిఆర్

▶ 2లో

కాని పనులు.. రాని పన్నులు..

(మొదటి పేజీ తరువాయి)

వరకు పూర్తి కాలేదు. శివారు గ్రామాలతో పాటు నగరంలోని పలు ప్రాంతాలకు పూర్తిగా తాగునీటి సరఫరా జరగడం లేదు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న యూజిడి పనులు తిరిగి ఎప్పటికి ప్రారంభం అవుతాయన్నదీ ఇంకా స్పష్టత రాలేదు. యూజిడి పనులు పూర్తికాకపోవడం, కాంట్రాక్టర్లు రోడ్లు తవ్వివేసి వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు కార్పొరేటర్లు అసంతృప్తిగా ఉన్నారు.

నగరంలో నిర్మించిన ఏడు వేల టిడ్కో గృహాల అప్పగింత వరకు ఇంత వరకు పూర్తికాలేదు. టిడ్కో గృహాల వద్ద మౌలిక సదుపాయాల కల్పన మందగమనంతో మూడేళ్లుగా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గుంటూరులో డోర్ నంబర్ల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉంది. వీటి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశంపై కొన్ని నెలలుగా ఎటువంటి నిర్ణయమూ తీసుకోలేదు. వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులకు సంబంధించి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ప్రతిపాదనలు సమర్పించారు. వీటిపై చర్చించి కౌన్సిల్‌లో ఆమోదించనున్నారు.

జున్నుషాహిద్ నగర్ బాధితులకు సిపిఎం పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యామ్నాయంగా స్థలం కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ప్రత్యామ్నాం చూపిన తర్వాతే పనులు ప్రారంభించాలని, లేకుంటే ఆందోళన చేస్తామన్నారు. కాలనీవాసుల పోరాటానికి సిపిఎం పూర్తి అండగా ఉంటుందని నళినీకాంత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు లక్కా అరుణకుమారి, నగర నాయకులు బాషా, పాత గుంటూరు శాఖ కార్యదర్శి ఎస్.కార్తీక్ పాల్గొన్నారు.

20వ తేదీ నుండి సమ్మెలోకి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో నమోదు చేయడంతోపాటు అందర్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రమాద, సహజ మరణానికి చెల్లిస్తున్న నష్టపరిహారాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కాంట్రాక్టు లేబర్‌కు కూడా అమలు చేయాలని కోరారు. కార్మిక శాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం జాతీయ, పండుగ సెలవులు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా రాజేష్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బి.ముత్యాలరావు, మెడబలిమి పద్మ, సుబ్బాయమ్మ, కాళంగి సుమలత, కాళంగి ప్రమీల, కిషోర్, రాజు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న నాదేండ్ల మనోహర్

మృతుని కుటుంబానికి రూ.5లక్షల చెక్కు అందజేత

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త పొన్నూరు పట్టణ వల్లంశెట్టి సాయి భరత్ కుటుంబానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పంపిన రూ .5 లక్షల చెక్కును గురువారం జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అందజేశారు. అనంతరం సాయి భరత్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. జనసేన పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకురాలు పార్వతి నాయుడు, జిల్లా అధ్యక్షుడు గాదే వెంకటేశ్వరరావు ,పట్టణ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, నూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉగాదికి జనగన్న కాలనీల్లో గృహ ప్రవేశాలు

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

పేదలందరికీ ఇళ్ళ పథకం లేఅవుట్లలో ఉగాది నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి అయిన వాటికి గహ ప్రవేశాలు జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, తహశిల్దార్లు, ఎంపీడీఓలు, విద్యాశాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉగాదికి గృహ ప్రవేశాలు చేసే ఇళ్లకు విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు, యంపీడీఓలు,గృహ నిర్మాణ శాఖాధికారులు ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేసి, క్షేత్ర స్థాయిలో ఉత్పన్నమవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిష్ ఆంధ్రాకు సంబంధించి గ్రామాల్లో, మున్సిపల్ ఏరియాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసుకునే లబ్దిదారులకు అవసరమైన స్థలాలను తహశీల్దార్లు, ఎంపిడీఓలు అందించాలన్నారు. మెప్మా పీడీ వెంకటనారాయణ మాట్లాడుతూ తాడేపల్లిలో సూచించిన స్థలాల్లో చేపల వ్యాపారానికి అనుకూలంగా లేనందున, సీతానగరంలో షాపులు నిర్మించుకునేందుకు స్థలాలు కేటాయించాలని లబ్దిదారులు కోరుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ చేపల వ్యాపారం జరిగే ప్రదేశాల్లో లబ్దిదారులకు స్థలం కేటాయించాలని, వేరే చోట ఇస్తే వారికి ఉపయోగం ఉండదన్నారు. వచ్చే వేసవికి గ్రామాల్లో, పట్టణాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లను పూర్తిగా నింపుకొని ఉంచుకోవాలని, తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొన్ని పాఠశాలల్లో అక్షయపాత్ర సంస్థ సరఫరా చేస్తున్న భోజనాన్ని విద్యార్థులు తినట్లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారణాలు తెలుసుకొని నివేదిక అందజేయాలన్నారు. అక్షయపాత్ర ప్రతినిధులతో మాట్లాడి నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని ఎంఇఓలకు సూచించారు.జగనన్న పాల వెల్లువ పథకం ద్వారా పాల సేకరణ తక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి అందుకు గల కారణాలను గుర్తించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామిరెడ్డి, జెడ్పీ సిఇఒ జే.మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

ఇలా రండి.. అలా వెళ్లండి..

(మొదటి పేజీ తరువాయి)

పార్కింగ్ స్థలంలో తమ వాహనాలు నిలిపి ఆర్టీసీ బస్సుల ద్వారా పైకి వెళ్లాలన్నారు. చిలకలూరిపేట వైపు నుంచి వచ్చే విఐపి పాసుదారులు యూటీ కూడలి నుంచి క్రషర్ల మార్గం మీదుగా విఐపి పార్కింగ్ స్థలానికి చేరుకోవాలన్నారు. విఐపి పాసులు కొండ పైకి వెళ్లేందుకు మాత్రమేనని, దర్శనానికి వర్తించవని చెప్పారు. నరసరావుపేట నుంచి కోటప్పకొండకు వచ్చే ప్రభలు మధ్యాహ్నం 2 గంటల నుండి యల్లమంద, గురవాయపాలెం మీదుగా సాయంత్రం 6 గంటలలోపు కొండకు చేరుకోవాలన్నారు. కోటప్పకొండ నుంచి నరసరావుపేట వైపు తిరిగి వెళ్లే వాహనాలు రెడ్ల సత్రం వైపు చిలకలూరిపేట మేజర్ కాల్వ మీదుగా ఏర్పాటు చేసిన మార్గంలో వెళ్లాలని, గురువాయపాలెం, యల్లమంద మీదుగా అనుమతి లేదని వివరించారు. విఐపి, సాధారణ పార్కింగ్ ప్రదేశాల నుంచి తిరిగి వెళ్లే ట్రాఫిక్ కొండకావూరు, పమిడిమర్రు జెఎన్‌టియు కళాశాల మీదుగా వినుకొండ రహదారి పైకి చేరుకుని వెళ్లాలన్నారు. సంతమాగులూరు, అద్దంకి మండలాల నుంచి వచ్చే వారు మన్నెపల్లి నుంచి లక్ష్మీపురం, పెట్లూరివారిపాలెం మీదుగా సాధారణ పార్కింగ్ స్థలానికి చేరుకోవాలని చెప్పారు.

సంతమాగులూరు, అద్దంకి మండలాల నుంచి ప్రభల వద్దకు వచ్చేవారు మన్నేపల్లి, తంగెడుమల్లి, గురిజేపల్లి, యూటీ మీదుగా ప్రభల ప్రాంతానికి చేరుకోవాలని చెప్పారు. మన్నేపల్లి నుంచి కోటప్పకొండ వద్దకు ట్రాఫిక్‌ను అనుమతించరని, ఎఎం రెడ్డి కళాశాల ఎదురుగా పోలీస్ చెక్‌పోస్టు నుంచి వాహనాలను అనుమతించమని తెలిపారు. చిలకలూరిపేట నుంచి ప్రభల వద్దకు వచ్చే వాహనాలు యడవల్లి నుంచి అట్టల ఫ్యాక్టరీ ఎదురుగా గల దారి నుంచి కట్టుబడివారిపాలెం మీదుగా రావాలన్నారు. కోటప్పకొండ నుంచి తిరిగి చిలకలూరిపేట వెళ్లే వారు యూటీ జంక్షన్ నుంచి కట్టుబడివారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా చెరువురోడ్డులో వెళ్లాలని సూచించారు. తమ సూచనలు పాటించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని కోరారు. సమావేశంలో ఎఎస్‌పి బిందుమాధవ్, డీఎస్పీ చినవిజయభాస్కర్‌రావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట రోశయ్య

పెండింగ్ సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలి

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరతగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అధికారులకు అదేశించారు. గురువారం పొన్నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి సమస్యను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శ్రీరామ మున్సిపల్ హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు అభినందన ప్రశంసా పత్ర బహుమతి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం. పద్మలీల, ఎండిఓ శేషమాంబ, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి , షేక్. సైపుల్లా, ఎంఈఓ రుద్రపాటి శోభచంద్, రూరల్ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిలకడగా మిర్చీ ధరలు

- మిర్చియార్డులో కొనసాగుతున్న రద్దీ
- 1.32 లక్షల టిక్కీలు రాక
- వేగం పుంజుకున్న విక్రయాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి యార్డులో రద్దీ కొనసాగుతోంది. గురువారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 1,32,084 టిక్కీలు యార్డుకు వచ్చాయి. పాత నిల్వలతో కలిపి 1,36,092 టిక్కీలు అమ్ముడుపోయాయి. ఇంకా 82,327 టిక్కీలు వచ్చాయి. పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, బళ్లారి జిల్లాల నుంచి ఎక్కువగా మిర్చి గుంటూరు యార్డుకు వస్తోంది. యార్డులో క్రయ విక్రయాలు చురుగ్గా సాగుతున్నాయి. గత వారం కన్నా కొన్ని వెరయిటీ ధరలు స్వల్పంగా తగ్గగా మరికొన్ని వెరయిటీల ధరలు నిలకడగా ఉన్నాయి. 334 రకం కనిష్ట ధర క్వింటాలు రూ.8 వేలు, గరిష్ట ధర రూ.19,500 నెంబరు 5 రకం కనిష్ట ధర రూ.10,500 వేలు, గరిష్టం రూ.20 వేలు, 273 రకం కనిష్టం రూ.13 వేలు, గరిష్టం రూ.20 వేలు, 341 రకం కనిష్టం రూ.8వేలు, గరిష్టం రూ.22 వేలు, 4884 రకం కనిష్టం రూ.10 వేలు, గరిష్టం రూ.16వేలు, సూపర్ 10 రకం కనిష్టం రూ. 17వేలు, గరిష్టం రూ.18,400 ధరలు లభించాయని యార్డు అధికారులు వెల్లడించారు. మేలు రకాలైన తేజ క్వింటాలు కనిష్టం రూ.7వేలు, గరిష్టం రూ.20,500 బాడిగ రకం కనిష్టం క్వింటాలు రూ.8 వేలు, గరిష్టం క్వింటాలు రూ.25,500 వేలు, దేవనూరు డీలక్సు కనిష్టం రూ.9500, గరిష్టం రూ.23 వేలు లభించాయి. గత నెలలో కనిష్ట ధర రూ.10 వేల వరకు పలకగా ప్రస్తుతం రెండు వేల వరకు తగ్గింది. అయితే గత నెలలో నాణ్యమైన సరుకు వచ్చినప్పుడు సగటు ధర రూ.20 నుంచి రూ.22 వేలు ఉండగా ప్రస్తుతం రూ.17 వేల నుంచి రూ.20 వేల మధ్యన వస్తుందని చెబుతున్నారు. సగటున గరిష్టంగా రూ.20 వేలకు మించి ధర వస్తుంది. గుజరాత్, మహరాష్ట్ర, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి వ్యాపారులు పెద్ద సంఖ్యలో గుంటూరు యార్డుకు రావడం వల్ల ధరలు పెరుగుదల ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం విదేశీ ఆర్డర్లు ఇంకా ఖరారు కాలేదని దేశీయ మార్కెట్‌కు డిమాండ్ ఉందని వ్యాపారులు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి ఆర్డర్లు వస్తున్నాయని వ్యాపారులు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం కండ్లకుంటలో వడికే తులసి బాయ్ (25) అనుమానా స్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం కండ్లకుంటలో గురువారం జరిగింది.తల్లి కేతావత్ పార్వతికథనం ప్రకారం, భార్యాభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లుగా తెలిపారు.పెద్దమనుషులతో మాట్లాడించి తల్లి కేతావత్ పార్వతి, ఇంటి వద్ద ఉన్న తులసీబాయి నెలరోజులు పుట్టింట్లో ఉంది. వారం క్రితం భర్త ఆమెను కండ్లకుంట పిలిపించుకున్నాడు. చీకటి పడిన తర్వాత కూడ తులసి బాయ్ ఇంట్లో నుంచి బయటకు రాకపోవడంతో

ఇరుగు పొరుగు వారు ఆ ఇంట్లోకి వెళ్లి చూడగా చనిపోయిఉంది. ఈ సమాచారం పోలీసులకు తెలియడంతో వారు గ్రామానికి చేరుకున్నారు. భర్త రూబేన్ నాయక్ అందుబాటులో లేకపోవడంతో అతనిపైనే బంధువులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు . హత్య చేసి మంచంపై పడుకోబెట్టి వెళ్లాడని ఆరోపించారు. తులసి బాయిది కండ్లకుంట పక్కనే ఉన్న కొత్త పుల్లారెడ్డిగూడెం. ఆమెకు ఇద్దరు కుమారులు. వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- దాచేపల్లి

కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దాచేపల్లి మండలం భట్రుపాలెంలో జరిగింది. విజయ్ (19) గురువారం మధ్యాహ్నం తన ఇంట్లోని ఫ్యాన్ కొక్కానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని తల్లి పొలం పనికి వెళ్లిన సమయంలంలో ఆత్మహత్య కు పాల్పడ్డాడు. పదో తరగతి చదువుతున్న విజయ్ గొర్రెలు కూడా కాస్తుం టాడు. ఇంటిపక్కనే ఉండే వారి బంధువులు విజయ్‌ను పలకరించేందుకని వెళ్లి ఎంతగా తలుపు కొట్టినా తియ్యలేదు. దీంతో అనుమానం మొచ్చిన వారు ఇంటి కిటికిలో నుంచి చూడగా విజయ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉండటం గమనించారు. బంధువులు, స్థానికుల సాయంతో ఆ ఇంటి తలు పులు పగలగొట్టి ఈ మేరకు పోలీసులకు సమాచారం అందజేశారు. దాచేపల్లి ఎస్ఐ సంధ్యారాణి సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆగివున్న ట్రాక్టర్ ను ద్విచక్ర వాహనం ఢీ కొన్న సంఘటనలో పండ్ల వ్యాపారి మృతి చెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ సమీపంలో గురువారం ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో రాజుపాలెం మండలం చౌటపాపాయపాలేనికి చెందిన కుంభ ముసలయ్య (37) అక్కడికక్కడే మృతి చెందాడు. క్రోసూరు నుండి సత్తెనపల్లి కి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో బైకుపై ప్రయాణిస్తున్న ముసలయ్య మృతి చెందాడు. ముసలయ్య అరటి కాయలు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్యా,ఇద్దరు పిల్లలు ఉన్నారు. సత్తెనపల్లి రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిల్లులో రేషన్ బియ్యం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పట్టణంలోని జి బి సి రోడ్డులో ఉన్న ఎన్నారై రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 320 బస్తాల రేషన్ బియ్యంను పొన్నూరు అర్బన్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొన్నూరు శివారులో అక్రమంగా తరలిస్తున్న11 క్వింటాల రేషన్ బియ్యంను, చింతలపూడి నుండి పొన్నూరు వస్తున్న ఆటోను,స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు. ఒకరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .రేషన్ మాఫియా పొన్నూరు నియోజకవర్గం పరిధిలో విచ్చల విడిగా కొనసాగుతూనే ఉంది. రేషన్ మాఫియా పొన్నూరు చేబ్రోలు పట్టణ మండలాల పరిధిలో విచ్చలవిడిగా కొనసాగుతున్నా.. అధికారులు రేషన్ మాఫియాకు రాజకీయ అండదండలు ఉండటంతో చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

98 సీసాల మిలటరీ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

డిఫెన్సు ఉద్యోగులకు సరఫరా చేసే మద్యం సీసాలు విక్రయిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద 750 ఎం.ఎల్. బాటిల్స్ 98 స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా అదనపు ఎస్పి సుప్రజ తెలిపారు. గుంటూరులోని ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానిక పండరీపురం ఐదో లైనులో యక్కంటి హనిమిరెడ్డి వద్ద వివిధ కంపెనీలకు చెందిన మిలటరీ మద్యం నిల్వ ఉన్నాయని వీటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హనిమిరెడ్డిని అరెస్టు చేసినట్టు ప్రకటించారు. రక్షణ శాఖలో రిటైర్డు ఉద్యోగులు లంబురెడ్డి, రామయ్య అనే ఇద్దరు వ్యక్తుల నుంచి హనిమిరెడ్డి బాటిల్స్ కొనుగోలు చేసినట్టు వివరించారు. వీరిద్దరిపై కూడా కేసు నమోదు చేసినట్టు వివరించారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి- క్రోసూరు

ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ అబ్ ఫేస్-2లో నిరుద్యోగ యువకులకు నేటి నుంచి స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో అసిస్టెంట్ ఎలక్ట్రిషన్ కోర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా అధికారి షేక్.బాజీ బాబు తెలిపారు. టెన్త్ లేదా ఇంటర్, ఐటిఐ పూర్తయిన అభ్యర్థులు ఈ లింకులో shorturl.at/iqDV2 రిజిస్టర్ చేసుకోవాలని కోరారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

గుంటూరుజిల్లా, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం, డోర్ నెం.5-92, ఈస్ట్ స్ట్రీట్, కాపురస్తులు షేక్ కరీమున్ భర్త : షేక్ మస్తాన్ గారి పేరు మీద తాడికొండ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 1314/2000, సర్వే నెం. 539, ది. 11-02-2023వ తేదీన గల దస్తావేజులు జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి తాడికొండ సెంటర్‌కు బైకుపై వెళుతుండగా దారిమధ్యలో పడిపోయినవి. తిరిగి ఎంత వెదికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

ఇట్లు

షేక్ కరీమున్ భర్త : షేక్ మస్తాన్,
డోర్ నెం.5-92, ఈస్ట్ స్ట్రీట్,
తాడికొండ గ్రామం, తాడికొండ మండలం,
గుంటూరుజిల్లా. సెల్ నెం :9666898168

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 1,32,084
మిర్చి ఎగుమతి	: 1,36,092
మిర్చి నిల్వ	: 82,327

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 19,500
నెం.5	10,500 - 20,000
273	13,000 - 20,000
341	8,000 - 22,000
4884	10,000 - 16,000
సూపర్ 10	17,600 - 18,400
నాన్ ఏసి	
తేజ	7,000 - 20,500
బడిగి	8,000 - 25,500
దేవనూరు డీలక్స్	9,500- 23,000
తాలుకాయలు	4,200 - 12,000

కోర్టు నోటీసు

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE :: GUNTUR
O.S.No:8/2023

Between :
Karnati Lakshmi .... Plaintiff
And
Guntupalli Rajya Lakshmi ....Defendant
To,
Guntupalli Rajya Lakshmi
W/o.Subba Rao, R/o.Door No: 15-6-81,
Redla Bazar, Old Guntur, Guntur.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు అదే అడ్రసులో లేరని, మీరు సదరు అడ్రసు గల ఇంటిని ఖాళీ చేసి గుంటూరు సిటీలో ఇంకొకచోట ఉంటుంన్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:07-03-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:07-03-2023

బి.కోటేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
గుంటూరు. సెల్: 99896 23969

కోర్టు నోటీసు

IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE :: GUNTUR
O.S.No:1072/2022

Between :
Adapa Venkata Siva Reddy ... Plaintiff
And
Badegallu Nagaraju ....Defendant
To,
Badegallu Nagaraju, S/o.Lakshmanna,
Chagadhoni Village, Gattu Mandal,
Jogulamba Gadwal Dist.,Telangana State.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:02-03-2023న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:02-03-2023

కొండవీటి శ్రీనివాసరావు,
వాది తరపు న్యాయవాది,
గుంటూరు. సెల్:9440445087

SUIT NOTICE

IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S No: 1021 / 2021

Between:
STATE BANK OF INDIA, RACPC, Guntur
Rep.by its Manager-Recovery .....Plaintiff
And
Shaik Mohammed Sadhik & Another
....Defendants

To,
D-1: Shaik Mohammed Sadhik,
S/o.Shaik Mohammed Galeeb,
D-2: Shaik Mohammed Galeeb,
S/o.Mohammed Hussain,APSRTC
Conductor ST No.350636, Both are
R/o. House No:13-6-51,Khayyum Manzil,6 th lane Gunturuvari Thota, Guntur.,
Permanent R/o.Door No:2-78, Main Road,
Medikonduru,Guntur Dist.

పై నెంబరు దావాను వాది ఐన బ్యాంకు వారు తమ లోను బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసియున్నారు.అందుపై మీకు అనేక పర్యాయములు సమన్లు(కోర్టు నోటీసులు) పంపినను తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని పై దావాను ది:28-02-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 28-02-2023

D.V Sai Nath,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు, సెల్: 9440181424

IN THE COURT OF THE HON'BLE XI ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD

O.P. No. 3009 OF 2017

Between:
Shaik Khaja Bee and another
...Petitioners
AND
Andhra Jayarao & others
...Respondents

To,
R-2: Prabhakara Traders,
S/o. D. Subba Rao, Aged: Major,
Occ: Owner, R/o. H.No. 21-11-38,
Gantalamma Chettu St. Guntur District,
Andhra Pradesh-522003.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and Respondent No.1 & 3. Several times notices were issued to you through court and R.P. but you have failed to receive the same. The case is posted on 07-03-2023 for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
Sd/- L.R.PRAKASH,
K. RANJITH KUMAR,
Advocates,
H.No. 10-308/A/2,
Vasanthapuri Colony,
Malkajgiri, Hyderabad.
Cell: 9866611022

గురజాల మార్కెట్ యార్డు చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి - దాచేపల్లి

దాచేపల్లి మండల మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురజాల మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కలకండ ఆంధ్రయ్యను ఘనంగా సన్మానించారు. గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ మాట్లాడుతూ ఆంధ్రయ్య మొదటి నుంచి బాగా కష్టపడే వ్యక్తిని, అంతేకాక పేదలకు సహాయం చేసే వ్యక్తిత్వం గల ఆయనకు ఈ పదవి వరించిందన్నారు. నడికుడి మాజీ సర్పంచ్ విజయకుమాంరెడ్డి, బి.శ్రీను, ఎన్.రామస్వామి, జి. వేదమని, పి.బాలు, జె.సైదులు,పి.రమేష్, మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా కింద ఆర్థికసాయం

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం చింతలతండాలో అనారోగ్యంతో మృతి చెందిన రమావత్ బిక్ష్యాలు నాయక్ కుటుంబానికి సర్పంచ్ శ్రీను నాయక్ వైఎస్సార్ బీమా కింద రూ.10 వేల ఆర్థిక సాయం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ రమావత్ బిక్ష్యాలు నాయక్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు.ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిటిసి సీతానాయక్, వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,పంచాయితి సెక్రటరి వెంకటేశ్వర్లు,వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధికి రుణాలు

ప్రజాశక్తి-అమరావతి

ఎస్సీ,ఎస్టీ యువతకు స్వయం ఉపాధి రుణాలు నాబార్డ్ ద్వారా అందించడం జరుగుతుందని నాబార్డ్ ఏజీఎం కార్తీక్ తెలిపారు. బ్యాంకులు స్కీం కింద క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యాంకులోన్ ఇచ్చే విధానాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వచ్చిన ఎస్ హెచ్ జి గ్రూపుల రుణాలు 99 శాతం రికవరీ ఉన్నదని తెలిపారు. నవోదయ కింద ఎస్ఎస్సి యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇచ్చే విషయంలో పాజిటివ్ దక్పథం వ్యవహరించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పిన్నింట మాధురి,నవోదయ నోడల్ ఆఫీసర్ సంజీవరావు లీడ్ బ్యాంకు మేనేజర్ వెంక టేశ్వరరావు, పిఓపిఆర్డి సంకురి.ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ వెండి నాణెంపై హర్షం

ప్రజాశక్తి - దాచేపల్లి

వెండి వంద రూపాయల నాణేంపై తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నటుడు నందమూరి తారకరామారావు చిత్రం ముద్రించాలని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై టిడిపి పల్నాడు జిల్లా ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి తుల్లా హర్షం వ్యక్తం చేశారు. ఎన్‌టిఆర్‌కు 'భారతరత్న' ఇచ్చి గౌరవిం చాలని ప్రభుత్వానికి తుల్లా విజ్ఞప్తి చేశారు.

రూ.21.12 కోట్లతో నిర్మించిన

గురుకుల పాఠశాల నూతన భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

బడుగు,బలహీన వర్గాల పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చిస్తోందని రాష్ట్ర సాంఘిక సం క్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. మండలంలోని రామకృష్ణాపురంలో రూ.21.12 కోట్లతో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల నూతన భవనాలను మేరుగ నాగార్జున,మంత్రి అంబటి రాంబాబుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడిన నాగార్జున ,గురుకుల సిబ్బందికి పలు సూచనలు చేశారు. గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంబటి రాంబాబు మాట్లాడుతూ నిరక్ష రాస్యత సమాజాభివృద్ధికి ఆటంకమని, విద్యాభివృద్ధికి పేదరికం అడ్డు కాకూడదనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టిందని చెప్పారు. ప్రస్తుతం రూ. 21 కోట్లతో అధు నాతన భవనాల సముదాయం అందు బాటులోకి వచ్చిందని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపా ధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. రామకృష్ణాపురంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన నీటి కాలుష్యం లాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకని బాలుర పాఠశాలలో కూడా ఆర్ ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు సూచిం చినట్లు చెప్పారు.

జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ మరికొన్నిరోజుల్లో అచ్చంపేటలో ఉన్న బాలురను నూతన భవనంలోకి తరలిస్తామని ఇక్కడ తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక శాతం నిధులు కేటాయిస్తుందన్నారు. రామకృష్ణాపురం పాఠశాలలో జరిగిన ఘటనలు భవి ష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేం దుకని జిల్లాలోని 1740 పాఠశాలలను ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులతో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా పరిశీలించేందుకు విధివిధానాలు రూపొందించా మన్నారు. మంత్రులు, కలెక్టర్ ,ఉన్నతాధి కారులు భవనాలను ప్రారంభించి శిలా ఫలకాలను ఆవిష్కరించారు. అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల జిల్లా సమ న్వయకర్త శాంతి విశాల, ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. ఎంపిపి యలవర్తి పార్టీ జైబూన్ బి, రూరల్ మ డల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కర్‌రెడ్డి, బాలుర గురుకుల విద్యాలయాల అధి కారులు పాల్గొన్నారు

గురుకుల పాఠశాల భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున. చిత్రంలో మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ ఎల్.శివశంకర్

ట్రాక్టర్ నడిపి.. ప్రభను కదిలించిన ఎమ్మెల్యే

విరిగిన ప్రభను సిద్ధం చేసిన గ్రామస్తులపై ఎమ్మెల్యే ప్రశంసలు

ప్రజాశక్తి-నరసరావుపేట

మండలంలోని గురవాయిపాలెంలో మంగళవారం నాటికి సిద్ధమైన 110 అడుగుల విద్యుత్ ప్రభను పైకి లేపుతుండగా విరిగిన సంగతి తెలిసిందే. అయితే, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రోత్సాహంతో గ్రామస్తులు గురువారం నాటికి 90 అడుగుల విద్యుత్ ప్రభను సిద్ధం చేశారు. గురువారం ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని గ్రామ పెద్దలను, ప్రభ కమిటీ సభ్యులను అభి నందించారు. ట్రాక్టర్ నడిపి ప్రభను కదిలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న అపశృతి జరిగి ప్రభ విరిగి పోవడం దురదృష్టకరమైనప్పటికీ, గ్రామస్తులు నిరాశ చెందకుండా దీనిని సిద్ధం చేయడంవారికి ఐకమత్యానికి నిదర్శనమంటూ వారిని ప్రశంసిం చారు. గ్రామస్తులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు

రేపు తల్లం బ్రహ్మయ్య 22వ వర్ధంతి సభ

ప్రజాశక్తి-అమరావతి

ఈ నెల 18వ తేదీన తల్లం బ్రహ్మయ్య 22వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. గురువారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు తల్లం బ్రహ్మయ్య తన తన హయాంలో గ్రామాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని అన్నారు. గ్రంథాలయం, స్కూలు, సిపిఎం ఆఫీసుకు విలువైన తన సొంత స్థలాలను ఇచ్చారని కొనియాడారు.

రైతు,కార్మిక,ప్రజా ఉద్య మాల్లో తన జీవితాంతం పాల్గొన్నారని, తుది శ్వాస విడిచే వరకు సిపిఎం అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. 18వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు స్థానిక సిపిఎం కార్యాలయంలో బ్రహ్మయ్య వర్ధంతి సభ జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై సదస్సు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయకుమార్ సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంజమాల రవిబాబు తదితరులు ప్రసంగిస్తారని చెప్పారు. కార్యకర్తలు , అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

మాజీ మంత్రి కాసును కలిసిన పుడా చైర్మన్ మిట్టపల్లి

ప్రజాశక్తి-నరసరావుపేట

పల్నాడు జిల్లా అర్బన్ డెవ లప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఇటీ వల పదవీ స్వీకారం చేసిన మిట్ట పల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని కలిశారు. గురువారం స్థానిక ప్రకా ష్ నగర్ లోని కాసు నివా సంలో ఆయనను మర్యాదపూర్వ కంగా కలి శారు. తనకు రాజకీయ ఓన మాలు నేర్పిన తన గురువుకు కృతజ్ఞతగా చిరు సత్కారం చేసినట్లు మిట్టపల్లి రమేష్ తెలిపారు. కాసు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మిత్రుడు మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు కుమారుడు రమేష్ ఈ పదవి స్వీకరించడం ఎంతో ఆనం దంగా ఉందన్నారు. రమేష్ నేతృత్వంలో పల్నాడు జిల్లా పట్టణీకరణలో ముందుండి శాశ్వ తంగా పేరు సంపాదించు కోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. రాజకీయంగా ఏ పార్టీలో ఉన్న ప్పటికీ తన ఆశీస్సులు మిట్టపల్లి కుటుంబానికి ఎప్పుడూ ఉంటాయ న్నారు. కాసును కలిసిన వారిలో మిట్టపల్లి శేఖర్, వక్కలగడ్డ సురేష్ ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మాచర్ల

మండలంలోని రాయవరంలో గురువారం ఏపీ ఎస్ఎసి ఎస్ లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో వైద్య శిబి రం నిర్వహిం చారు. మహిళలకు రక్త పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులపై సూచనలు చేశారు. ఖమ్మంపాడు పిహెచ్‌సి డాక్టర్ సాయికృష్ణ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిం చారు. సర్పంచ్ సుందర్ లీల, వైసిపి నాయకులు వెంకటేశ్వంరెడ్డి, ఎంపిటిసి వెంకటేష్ పాల్గొన్నారు.

చిలకలూరిపేట ఆర్కిటెక్ట్‌కు అవార్డు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన స్వరో కాన్ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్ జబ్బార్ రూపొందించిన రివర్ బీచ్ రిసార్ట్స్ రామాపురం బీచ్, చీరాల అవుట్ స్టాండింగ్ కాంక్రీట్ స్ట్రక్చర్ కమర్షియల్ విభాగంలో ఎంపికైంది. జబ్బార్ ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన ఇం డియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్, అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన ఐసిఐ అల్ట్రాటెక్ అవార్డ్సు- 2022 కార్యక్రమంలో అవుట్ స్టాండింగ్ కాంక్రీట్ స్ట్రక్చర్ కమర్షియల్ విభాగంలో ఈ అవార్డు దక్కినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో సత్కరించి ఈ అవార్డును ప్రదానం చేశారని తెలిపారు. పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, ఆర్కిటెక్టులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల బిల్డర్స్ అసోసియేషన్ హాల్‌లో ఆయనను పలువురు అభినందించారు. లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటి మెం బర్ ఎం.భాను ప్రసాద్ మాట్లా డుతూ జబ్బార్‌ను ఈ అవార్డుతో గౌరవించ డం పట్టణానికే గర్వకారణమన్నారు. జబ్బార్‌ను చిలకలూరి పేట లైసెన్స్‌డ్ సర్వీసెస్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డేవిడ్, సభ్యులు

శ్యామ్, శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్ల అంజిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షేక్ మస్తాన్ వలి అభినందించారు

మాట్లాడుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుష్మ

సమావేశంలో మాట్లాడుతున్న మెప్మా ఆర్‌పిల జిల్లా అధ్యక్షులు అచ్చమాంబ

ఏప్రిల్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

అంగన్వాడీలు, ఇతర స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని తదితర డిమాండ్లతో, కార్మిక, ఉద్యోగ, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు ఎన్.రమాసుష్మ పిలుపునిచ్చారు. పాత గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో జరిగిన అంగన్‌వాడీ యూనియన్ జిల్లా విస్తృత సమావేశంలో ఆమె ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 9ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకూ అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం జీతం పెంచలేదని, నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరగటానికి కేంద్ర ప్రభుత్వ విధానాలు కారణమయ్యాయని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్పు చేసిందన్నారు. ఇలాంటి నిరంకుశ విధానాలను ప్రతిఘటించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతాంగాన్ని దివాళా తీస్తున్నాయని, కార్మిక వర్గాన్ని వెట్టిచాకిరికి గురిచేస్తున్నాయని అన్నారు. దేశ ప్రజలందరిపై వివిధ రూపాల్లో భారాలు మోపుతూ, దేశ సంపదను ఆదానీకి కట్టబెడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు ఎవిఎన్.కుమారి, కష్ణకుమారి, శివలీల, సిఐటియు నాయకులు బి. లక్ష్మణరావు తదితరులు ప్రసంగించారు

మెప్మాఆర్‌పిలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

మెప్మా ఆర్పీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ప్రదర్శన, బహిరంగ సభలో జిల్లాలోని ఆర్‌పిలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మెప్మా ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.అచ్చమాంబ పిలుపునిచ్చారు. పాత గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో జరిగిన యూనియన్ విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆర్‌పిలకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదన్నారు. . సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ కేంద్రం అనుసరిస్తున్న విధానాలు రైతుల్ని , కార్మిక వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రజలపై భారాలు మోపుతూ, దేశ సంపదను ఆదానీకి కట్టబెడుతున్నారన్నారు. యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి ఎస్.రమాదేవి నగర అధ్యక్షులు బి.వెంకటరమణ, జిల్లా కోశాధికారి ఎస్.కె.సైదాబీ, రత్నకుమారి, సీతారావమ్మ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వివిఐటి చైర్మన్ విద్యాసాగర్

వివిఐటిలో విశ్వనాథ సంస్కృతి పురస్కార ప్రదానం

ప్రజాశక్తి-తెనాలి:వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల్లో గురువారం విశ్వనాథ సంస్కృతి పురస్కార ప్రదానోత్సవ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమి చైర్మన్ డాక్టర్ మద్దినేని సింహకౌటిల్య చౌదరి, సాహితీ వేత్త బూసురుపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన ప్రముఖ తోలుబొమ్మల కళాకారులు, రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు సిందె కల్లాయప్ప, వెంకటమ్మలకు 2022 సంవత్సరానికి గాను విశ్వనాథ సంస్కృతి పురస్కారాలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు ప్రదర్శించిన తోలుబొమ్మలాటను తిలకించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ అంతరించిపోతున్న కళలను, ఆ కళా కారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. పురస్కార గ్రహీతలు మాట్లాడుతూ జానపద కళల్లో అత్యంత ప్రాచీనమైనది తోలుబొమ్మలాటని, ఈ ప్రదర్శన నైతిక సూత్రాలు, విలువలను తెలయి జేస్తాయన్నారు. కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్‌టి కమాండర్ కె.శ్రీనివాసరావు, ఎం. రవికృష్ణ పాల్గొన్నారు.

ఊరేగిస్తున్న గొట్టిపాడు ప్రభ,
కోలాటం చేస్తున్న మహిలు

కోటప్పకొండకు ముస్తాబైన గొట్టిపాడు ప్రభ

ప్రజాశక్తి- ప్రత్తిపాడు

మహాశివరాత్రి కోటప్పకొండ తిరుణాలకు మండలం పరిధిలోని గొట్టిపాడు ప్రభ గురువారం ముస్తాబైంది. గ్రామంలో ఊరేగిస్తూ , మహిళలు కోలాటం చేస్తున్నారు. ఈ గ్రామ ప్రభ 1935 సంవత్సరం నుంచి గొట్టిపాడులోని తూర్పు, దక్షిణపు, పడమర, ఉత్తరం వీదిలుగా ఏర్పడి ఒక్కొక్క సంవత్సరం ఒక్కొక్క వీధి వారు సుమారు 35 అడుగుల ప్రభ కట్టుకొని 12 జతల ఎడ్లతో ముడుపు బియ్యాన్ని కట్టుకొని కోటప్పకొండ వెళ్లి ఆలయంలో ముడుపులు చెల్లిస్తారు. అయితే 2021 సంవత్సరంలో తూర్పు వీధి వారు ప్రభ వెళుతున్న సందర్భంలో గణపవరం వద్ద యాక్సిడెంట్ కావడంతో ఒకరు మరణించారు.ఈ ఏడాది ప్రభకి 18 జతల ఎడ్లుతో వెళు _న్నందున ఏలాంటి అవంతారలు జరగకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు_చేశారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే జీకేకు నిజమైన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి

బిజెపి ఆలంబిస్తున్న విధానం వలన భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని దాన్ని కాపాడు కోవడమే జీకే రామారావుకు నిజమైన నివాళి అని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాలాద్రి అన్నారు. మంగళగిరి పెన్షనర్స్ హాల్లో గురువారం యుటిఎఫ్ నాయకులు, పెన్షనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జీకే రామారావు నాలుగో వర్ధంతి సభ సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో మాల్యాద్రి మాట్లాడుతూ రామారావు సమాజ మార్పు కోసం ఉపాధ్యాయుడిగా ఉండి పోరాటం చేశారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకురావడం వలన విద్యారంగానికి తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు. నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అధ్యక్షత వహించిన రాఘవులు మాట్లాడుతూ మంగళగిరి పరిసర ప్రాంతాల్లో అనేక ప్రజా ఉద్యమాలను రామారావు నిర్వహించారని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కొరకు అనేక ఆందోళన చేశారని అన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి వీరాంజనేయులు మాట్లాడుతూ మంగళగిరిలో పెన్షనర్స్ కోసం భవన

నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మాణం కొరకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి బాలకృష్ణయ్య మాట్లాడుతూ క్రమశిక్షణతో జీకే రామారావు ఉండేవారని, ఆ పట్టుదలతోనే సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా యుటిఎఫ్ నాయకులు వై పుల్లారావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, మాజీ కౌన్సిలర్ వీసం జవహర్లాల్, నిర్మల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వివి ప్రసాద్, రిటైర్డ్ ఏఎస్ఐ జే నారాయణరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు డి కనక లింగేశ్వరరావు, జిబివి సరోజినీ, కృష్ణ బలిజ సంఘం నాయకులు కోలా వీరాంజనేయులు, ఏ నాగబాబు, లంక కోటేశ్వరరావు, వై కల్పనా, కే.అరుణాచలం పాల్గొన్నారు.

క్లాప్ కొడుతున్న రత్నాకర్

తెనాలిలో షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరణ

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక రామలింగేశ్వరపేట పాత డిపో సెంటర్‌లో గురువారం ఫాన్ ఆఫ్ పిఎస్‌పికె షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ ప్రారంభమైంది. యువ కొరియో గ్రాఫర్ కొండ్రు శశిధర్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరణ ప్రారంభోత్సవంలో దర్శకులు కనపర్తి రత్నాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నటీనటులపై క్లాప్ కొట్టారు. ప్రవల్లిక ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో కొండ్రు ప్రవల్లిక ఈ లఘుచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మస్తాన్, కావ్య హీరో, హీరోయిన్లు కాగా గోపి పిఎస్‌పికె, పృథ్వీరాజ్, ప్రవీణ్, వర్షిత, శశిధర్ నటిస్తున్నారు. కార్యక్రమంలో బల్లూ, చెర్రీ పలవురు కళాకారులు పాల్గొన్నారు.

స్టార్టప్‌కు తొలి అడుగు సమస్యను గుర్తించడమే..!

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్:స్టార్టప్‌కు తొలి అడుగు సమస్యను గుర్తించడమేనని, మహిళా సాధికారత కోసం టెక్నాలజీని ఉపయోగించుకోవాలని టచ్ ఎ లైఫ్ ఫౌండేషన్ సిఇఒ డాక్టర్ జె.ఎ.చౌదరి అన్నారు. గురువారం కెఎల్ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రపంచ సామాజిక ఆవిష్కరణ దినోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ మాట్లాడుతూ ముఖ్య అతిథిని పరిచయం చేస్తూ విద్యార్థులను పరిశ్రమల స్థాపన దిశగా ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ , స్టూడెంట్ ప్రోగ్రెషన్ డీన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ విబాగం చేపడుతున్న వివిధ కార్యకలాపాలు, ప్రపంచ స్థాయి సర్టిఫికేట్‌ల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్య అతిథిగా హాజరయిన డాక్టర్ జె.ఎ.చౌదరి మాట్లాడుతూ భవిష్యత్తు పూర్తిగా స్టార్టప్‌లపైనే ఉందన్నారు. పరిశ్రమల స్థాపన, నూతన ఆవిష్కరణల నేపద్యంలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించి మంచి ఆవిష్కరణల స్టార్టప్‌లతో ముందుకు రావాలని యువతను ఆహ్వానించారు. స్టార్టప్‌కు తొలి అడుగు సమస్యను గుర్తించడంలోనే ఉందన్నారు. సమస్యను గుర్తిస్తే పరిష్కారం దొరుకుతుందన్నారు. యువత గ్రామాల్లో పర్యటించి సామాజిక సమస్యలను గుర్తించాలని కోరారు. ఎన్‌ఆర్‌ఐల సహకారంతో ఆయా గ్రామాల్లో ఎంతో కాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలకు తమ స్వచ్చంద సంస్థ ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు విద్యార్థులు పలు అనుమానాలను నివృత్తి చేసుకున్నారని

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ జెఎ చౌదరి

తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ అసోసియేట్ డీన్ డా. పి. శ్యామ్ సుందర్, ఆవిష్కరణ రూపకత్పన ఆలోచన విబాగం అదిపతి డాక్టర్ నరసింహరాజులు సంయుంక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో.విసి.డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్, సాక్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె. రూత్ రమ్య, మహిళా సాధికారత ప్రో ఇంచార్జి డాక్టర్ కె. సోనీ తదితరులు పాల్గొన్నారు.

మలబార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి:మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ 9వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం గుంటూరు లక్ష్మీపురంలోని షోరూమ్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ, రెడ్ క్రాస్ సంస్థతో కలిసి ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టోర్ డైరక్టర్ నదీమ్ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులు సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు చికిత్స చేయడంలో రక్త దానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గుంటూరు షోరూం ప్రారంభించి 9ఏళ్ల పూర్తయిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్, మరియూ గౌరు శిరీష ప్రజ్వల కమిటి, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగు రెట్టింపు చేసేందుకు కృషి

ప్రజాశక్తి - నూజెండ్ల

చిరుధాన్యాల సాగు, ఉత్పత్తిని పెంచేలా రైతు భరోసా కేంద్రాల సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి తెలిపారు. మండలంలోని ఐనవోలులో చిరుధాన్యాల సాగు పై గురువారం శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. జొన్న, మొక్కజొన్న, సజ్జ వంటి ముతక ధాన్యాలతో పాటు కొర్ర,రాగి,వరిగలు, అండుకొర్రలు, సామలు వంటి చిరుధాన్యాలు సాగును రెట్టింపు చేసి తక్కువ వ్యయంతో రైతులకు ఎక్కువ ఆదాయం దక్కేలా సిబ్బంది కషి చెయ్యాలని కోరారు.కనీస మద్దతు ధరను జొన్న, మొక్కజొన్న,సజ్జ,రాగి పంటలకు ప్రకటించగా,కొన్ని చిరుధాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం మద్ధతు ధర ఇస్తోందని తెలిపారు. ముతకధాన్యాలతో పాటు చిరుధాన్యాలు సాగు చేయడం వలన అటు రైతులకు, ఇటు వినియోగదారులకు మేలు జరుగతుందన్నారు. ఒక ఎకరం వరికి వాడే నీటితో నాలుగు ఎకరాలు చిరుధాన్యాలు సాగు చేయవచ్చని చెప్పారు.

జిల్లా శిక్షణా కేంద్రం కోఆర్డినేటర్ డిడిఎ యం.శివకుమారి, చిరుధాన్యాల శాస్త్రవేత్త వై. పుష్పరేశి మాట్లాడుతూ పంటల సరళిలో చిరుధాన్యాలతో కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఈ పంటలకు కేవలం 8 కిలోల నత్రజని,8 కిలోల భాస్వరం అందించే ఎరువులు వేస్తే సరిపోతుందని చెప్పారు. చీడపీడలు ఎక్కువగా ఆశించవు కనుక పురుగు మందులపై పెట్టే ఖర్చు తగ్గించుకోవచ్చని అన్నారు. అనంతరం చిరుధాన్యాల అవశ్యకతను తెలిపే విధంగా గ్రామములో సిబ్బంది, విద్యార్థులతో అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయం డిపిఎం కె.అమలకుమారి, ఏడిఏలు బి.రవిబాబు, బి.వి శివకుమారి , ఏవోలు ఏ.అంకరావు ,అంజిరెడ్డి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె.రామారావు , పారా వెంకటేశ్వర్లు ,కాసుల చిన్న లక్ష్మయ్య ,రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి

సత్తెనపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాబురావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, వైసిపి నాయకులు పెండెం బాబురావు నియమితులయ్యారు. సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని నియ మిస్తూ మార్కెటింగ్ శాఖ కమిషనర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గౌరవ చైర్మెన్ గా స్థానిక ఎమ్మెల్యే, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వ్యవహరిస్తారు. చైర్మన్‌గా పెండెం బాబురావు, వైఎస్ చైర్మన్‌గా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడుకు చెందిన కళ్ళం శివరామిరెడ్డి కొనసాగనున్నారు. మరో 13 మందిని పాలకమండలి సభ్యులుగా నియమించారు. వీరితోపాటు ముప్పాళ్ళ సోసైటీ అధ్యక్షులు పల్నాడు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సత్తెనపల్లి ఎడిఎ , మున్సిపల్ చైర్పసన్ సభ్యులుగా వుంటారు. చైర్మన్‌గా నియమితులైన బాబురావును, పాలకవర్గ సభ్యులను పలువురు న్యాయవాదులు, వైసిపి నాయకులు అభినందించారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న అన్నారు. స్థానిక ఎన్‌అర్‌టి సెంటర్‌లోని ఉపాధ్యాయుల సంఘ భవన్‌లో గురువారం జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా అధ్యక్షులుగా డి.పెదబాబు వ్యవహరించారు. తిమ్మన్న మాటాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎపిజిఎల్ఐ, పిఎడ్‌డిఎ, ఎరియర్స్, పిఆర్‌సి ఎరియర్స్ పెండింగ్‌లో ఉంచి వేధించడం సబబు కాదని అన్నారు. ఉపాధ్యాయుల జీతాలు సకాలంలో ఇవ్వాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, మున్సిపల్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయులకు డిడిఒ అధికారాలు వెంటనే ఇవ్వాలనే మొదలైన డిమాండ్లు చేశారు.

విన్సెంట్‌పాల్‌కు సన్మానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణానికి చెందిన సామాజిక సేవకులు చుక్క విన్సెంట్ పాల్ సేవలను గుర్తించి హర్యానాకు చెందిన మ్యూజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో విన్సెంట్ పాల్‌కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ విన్సెంట్ పాల్ సేవ లకు గుర్తింపుగా గౌరవ డాక్టర్ రేట్ ప్రదానం చేయడం గొప్ప విషయమన్నారు. సత్కరించిన వారిలో పురపాలక సంఘ చైర్మన్ షేక్ రఫాని, డిఈ రమణ, ఎఇలు, టిపిఎస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి మండల పరిధి ధరణికోటలో వ్యవసాయ కళా శాల విద్యార్థులకు గ్రామీణ అను భవాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిరప పంటను సందర్శించారు. మిరప సాగులో పురుగుమందుల వాడకంతో పంటపై కలిగే దుష్ప్రభావాలు, వాటిని ఎలా గుర్తించాలి, నివారణ చర్యలు, కలిగే నష్టాలు పురుగుమందుల పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

బిసి జనభేరి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అచ్చంపేట

ఈ నెల 22వ తేదీన మంగళగరిలో నిర్వహించనున్న బీసీల జనభేరి బహిరంగసభను విజయవంతం చేయాలని అచ్చంపేట బీసీ సేన అధ్యక్షులు షేక్ జానీ బాషా కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ సేన జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు సొంఠి నాగరాజు ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ హక్కుల సాధన కోసం నిర్వహించే ఈ సభకు అచ్చంపేట మండలం నుంచి అధిక సంఖ్యలో బిసి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. అనంతరం జనభేరి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో మండల వైస్ ఎంపిపి టి.నాగరాజు, ఎంపిటిసి మోజిన్ షా, బీసీ సేన గుంటూరు జిల్లా అధ్యక్షులు జి. నాగకుమార్, స్టేట్ కోఆర్డినేటర్ పి.రంగనాథ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఆంజనేయులు, స్టేట్ సెక్రటరీ కె.కిషోర్, మండల బీసీ నాయకులు ఎస్ శ్రీను పాల్గొన్నారు

పొగాకు రైతులతో కంపెనీల సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

గొడ్ఫ్రీ ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ, యూఎల్టి సపోర్టు సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సంయుక్తంగా పొగాకు పండించే రైతులతో పసుమర్తిలో గురువారం ఆత్మీయ సదస్సు నిర్వహించినట్లు ఆ కంపెనీ జనరల్ మేనేజర్ ఎం.ప్రభాకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పొగాకుకు ప్రత్యేకమైన గుర్తింపు తీసుకువస్తుందని, ఈ ప్రాంత రైతులు పంటల విషయంలో అనేక అధు నాతన మెలకువలు కలిగి వ్యవసాయం చేయిస్తామని తెలిపారు. అందుకనే నాణ్యత, రేటు తప్పక వస్తుందని పేర్కొన్నారు. రైతులకు ఎటు వంటి సలహాలు సూచనలు కావాలన్నా ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డి.ఎస్. జితేంద్ర కుమార్, కంపెనీ ప్రతినిధులు పాటిల్, భరత్, జిఆర్కే రమేష్ రాజు,సందీప్, పునీత్, ఉమా మహేష్,కంపెనీ సిబ్బంది, పసుమర్తి సహా ఎనిమిది గ్రామాల నుంచి నాలుగు వందల మంది రైతులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

తోపుడు బండ్లు పంపిణి

ప్రజాశక్తి-వినుకొండ

రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్, వినుకొండ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ ,రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి సంయుక్త ఆధ్వర్యంలో రూ.30 వేల విలువ గలిగిన రెండు కూరగాయల తోపుడుబండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక విష్ణుకుండి నగర్‌లోని సిహెచ్ కేఆర్ మిల్క్ సెంటర్ వద్ద గురువారం గ్రేటర్ వినుకొండ అధ్యక్షులు ఆలా శ్రీనివాసరావు అధ్యక్షతన ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరికొండపాలెం, వడ్డేంగుంటలకు చెందిన పండ్ల వ్యాపారులకు బండ్లు పంపిణీ చేశారు. ఆలా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద కుటుంబాలకు జీవనోపాధి కింద రోటరీ చేస్తున్న కృషిని కొనియాడారు. తోపుడు బండ్లను చిరు వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని, వారు ఆర్థికంగా మెరుగుపడాలని ఆకాంక్షించారు. రోటరీ క్లబ్ సెక్రటరీ జి.నారాయణ, మాజీ అధ్యక్షులు ఎం.గిరిబాబు, బి.శ్రీనివాసరావు, సిహెచ్ కోటేశ్వరరావు, జి.గురునాథం , భద్రాచారి, బాల తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు తొలగించారని టిడిపి ధర్నా

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన ఓట్లను తొలగించేందుకు వైసిపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు ఆరోపించారు. మండల కేంద్రమైన ఈపూరు తహశీల్దార్ కార్యాలయం ముందు టిడిపి నాయకులు బైఠాయించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ టిడిపి సానుభూతిపరుల ఓట్లను వాలంటీర్ల సాయంతో బిఎల్వోలు ఫారం-7 ద్వారా తొలగించే పనిలో నిమగ్నమయ్యారని ఆరోపించారు. మండలంలోని 18 పంచాయతీలలోని గ్రామాల్లో 2,600 ఓట్ల తొలగింపునకు అన్నీ సిద్ధం చేసుకున్నారని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైందని, చనిపోయిన వారి ఓట్లను తొలగించుకుంటే తమకు అభ్యంతరం లేదని అన్నారు. రాజకీయ స్వలాభం కోసం అడ్డదారిలో టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకోమని ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఓట్ల తొలగింపుపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. అనంతరం తహశీల్దార్ రామావత్ వెంకటేశ్వర్లు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. టిడిపి మండల అధ్యక్షులు టి. బాలయ్య, సీనియర్ నాయకులు ఐ.కోటేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు,కె .మల్లికార్జునరావు, బి.సుబ్బయ్య, జి.వీరాంజనేయులు,ఎన్ మోషే,ఎం.ప్రసాదు పాల్గొన్నారు.

ధర్నా అనంతరం అనంతరం అధికారులకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అమృత వర్షిణి పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - తుళ్లూరు:హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ రచయిత కొత్తపల్లి మధుసూదనరావు రచించిన 'అమృత వర్షిణి' పుస్తకావిష్కరణ గురువారం విజయవాడ ఎంపి కేశినేని నాని కార్యాలయంలో గురువారం జరిగింది. మహిళా మూర్తుల విజయగాథలను స్ఫూర్తి నింపే విధంగా పొందుపరిచిన అమృత వర్షిని పుస్తకాన్ని అమరావతి రాజధాని ఐక్యకార్యాచరణ సమితి నాయకులు పువ్వాడ సుధాకర్ చేతుల మీదుగా ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి శ్రీరామ్ తాతయ్య ఆవిష్కరించారు. ఎల్. శివరాం ప్రసాద్, జివి. రాంప్రసాద్, జి.జయకష్ణ, బి.ప్రియాంక పాల్గొన్నారు.

క్లీన్ మంగళగిరి సాధకు సహకరించాలి

ప్రజాశక్తి- మంగళగిరి:క్లీన్ మంగళగిరి సాధనకు ప్రజలు సహకరించాలని, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ యు.శారదాదేవి గురువారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ప్రభుత్వం పరిశుభ్రమైన, ఆరోగ్య వాతావరణాన్ని ప్రజలకు అందించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. దీనిలో బాగంగానే చెత్త సేకరణకు క్లాప్ ఆటోలను నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందుకు అయ్యే ఖర్చును మురికివాడల ప్రాంతాల ప్రజలు నెలకు రూ.60, మిగిలిన ప్రజలు రూ. 120లు చొప్పున ఒక్కొక్క ఇంటికి చెల్లించాలని కోరారు. అందుకు నగరపాలక సంస్థ ప్రజలు సహకరించాలని కోరారు.

కిషోర్ బాబు ను అభినందిస్తున్న హెనీ క్రిష్టినా

కిషోర్‌బాబుకు హెనీ క్రిస్టినా అభినందన

ప్రజాశక్తి - తుళ్లూరు:పంచాయతీ రాజ్ 4వ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం - తాడికొండ సమితి యూనియన్ అధ్యక్షుడుగా డి కిషోర్ బాబు ఎన్నికయ్యారు. కిషోర్ బాబు, కార్యవర్గ సభ్యులను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెని క్రిష్టినా గురువారం అభినందించారు. కిషోర్ బాబుతో పాటు ఉపాధ్యక్షులుగా టి చైతన్య, కార్యదర్శి కె ఏడుకొండలు, సంయుక్త కార్యదర్శిగా కోటయ్య, కోశాధికారిగా జి సుజాత,కో ఆప్షన్ సభ్యులుగా కుమారి, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్ పల్లవిలు ఎంపికయ్యారు.

ప్రారంభిస్తున్న జనరల్ మేనజర్ ఓం నారాయణ శర్మ

మంగళగిరిలో ఎస్‌బిఐ ప్రాంతీయ వ్యాపార కార్యాలయం

ప్రజాశక్తి -మంగళగిరి

పట్టణంలోని ఆటోనగర్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ వ్యాపార కార్యాలయం, రిటైల్ ఆస్తుల రుణ కేంద్రం సెంటర్లను గురువారం అమరావతి సర్కిల్ జనరల్ మేనేజర్ ఓం నారాయణ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు త్వరితగతిన సేవలు అందించడానికి ఈ సెంటర్ల ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు పరిపాలన కేంద్ర డీజిఎం దినేష్, మంగళగిరి ప్రాంతీయ వ్యాపార కార్యాలయ రీజనల్ మేనేజర్ విశ్వేశ్వరరావు, ఏజీఎం రామకష్ణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

జాతీయ సదస్సులో ఎఎన్‌యు వీసీ

ప్రజాశక్తి-ఏఎన్‌యు

విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని, చక్కని సంస్కారం మానవతా విలువలతో కూడిన జీవన విధానం అలవడుతుందని చెప్పి ఆచరించి చూపిన మహోన్నత వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ పట్టేటి కొనియాడారు. వర్సిటీలోని అంబేద్కర్ విద్యా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నూతన విద్యా విధానాలపై అంబేద్కర్ ప్రభావం" అనే జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ చెప్పినట్లుగా తమ అబివృద్ధితో పాటుగా ఇతరుల అభివృద్ధికి సైతం తోడ్పడాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, ఆచార్య మధుబాబు, ఆచార్య స్వరూపరాణి, గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ విద్యా అధ్యయన కేంద్రం బాధ్యులు ఆచార్య అశోక్ కుమార్ సదస్సుకు అధ్యక్షత వహించారు.

మాట్లాడుతున్న వీసి రాజశేఖర్ పట్టేటి

ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచితంగా ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు

ప్రజాశక్తి-తెనాలి

మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఆరోగ్య విషయంలోనూ శ్రద్ధ వహించాలని ఊపిరితిత్తులు, శ్వాసకోస వైద్య నిపుణులు డాక్టర్ మిథునేశ్వరరెడ్డి చెప్పారు. స్థానిక గంగానమ్మపేట లెక్చరర్స్ కానీలోని శ్రీచక్ర సూపర్‌స్పెషాలిటీ వైద్యశాల్లో గురువారం ఉచితంగా ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మిథునేశ్వరరెడ్డి మాట్లాడుతూ వాస్తవానికి చెకప్‌కు రూ.1100 ఖర్చవుతుందని, పట్టణ, పరిసర ప్రాంత పేదలను దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. శిబిరంలో 325 మంది రోగులు పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పారు. వైద్యశాల చైర్మన్ డాక్టర్ కమ్మెల హరీష్, మేనేజింగ్ డైరెక్టర్ కమ్మెల శ్రీనివాస్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులు ఒక్కరే

ప్రజాశక్తి-తాడేపల్లి: తాడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ఒక్కరేనని ప్రధానోపాధ్యాయులు రాయల సుబ్బారావు స్పష్టం చేశారు. ఇటీవల మీడియాలో జిల్లాపరిషత్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయులు ఇద్దరు, ప్రభుత్వం దగ్గర డబ్బులు ఎక్కువ ఉన్నాయా అంటూ మీడియాలో వచ్చిన వార్తా కథనంపై ఆయన గురువారం స్పందించారు. తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విశ్రాంత ఉపాధ్యాయులు ఒకరు సేవా భావంతో ఎటువంటి జీతాభత్యాలు లేకుండా వ్యాయామ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం మాత్రం పాఠశాలకు ఒక వ్యాయామ ఉపాధ్యాయ పోస్టును మాత్రమే కేటాయించిందని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులు సంఖ్య రీత్యా పెద్దఎత్తున ఉండటంతో ఇటీవల మూడు పోస్టులు మంజూరైనట్లు చెప్పారు. రాంబాబు అనే డ్రిల్‌మాస్టర్ మాత్రమే వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారని వివరణ ఇచ్చారు. 11వందల మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులందరూ కష్టపడి పనిచేసే మనస్తత్వం గలవారేనని స్పష్టం చేశారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - మంగళగిరి: మంగళగిరి వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్లో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం బాలికలకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల బాలికలలో శారీరకంగా మానసికంగా ఎదుగుదల లేకపోవడం చేత కుటుంబ, ఆరోగ్య సమస్యలు వస్తాయని, పౌష్టికాహారం లోపం వల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనారోగ్యానికి గురవుతారని చిన్నప్పటి నుండి సి విటమిన్స్ ఆహారం ఎక్కువగా తీసుకోవాలని బాల బాలికలకు ఐసీడీఎస్ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ మాధవి లత, సచివాలయం మహిళా పోలీస్ సిహెచ్ కుమారి, ఆశా వర్కర్, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని: కొప్పురావూరు జెడ్పి హైస్కూల్లో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు ఎక్కువగా నువ్వులు,వేరుశనగ,సున్ని ఉండలు చిన్నప్పటి నుండి,ఆకుకూరలు, సి -విటమిన్స్ ఆహారం ఎక్కువగా తీసుకోవాలని బయట దొరికే ఆహారపదార్థాలు తినకూడదని, బాల బాలికలకు ఐసీడీఎస్ సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ వి.శ్రీదేవి,ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్ కె. కొటేశ్వరి, కె.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ శ్రీదేవి , సిబ్బంది

ముస్తాబైన ఆలయం, పరిలీస్తున్న ఈమని చంద్రశేఖర్‌రెడ్డి

మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-తెనాలి:మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ఉపకమిషనర్ ఈమని చంద్రశేఖరరెడ్డి అన్నారు. పెదకాకానిలోని శ్రీ గంగాభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఆలయం విద్యుద్దీపాలంకరణతో పండుగ శోభను సంతరించుకుంది. ఆలయ సహాయక కమిషనర్ ఎన్.శ్రీనివాసరెడ్డితో కలిసి ఉపకమిషనర్ ప్రాంగణమంతా కలియతిరిగారు. యాగశాలలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసన తదితర కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఆలయ సహాయక కమిషనర్ ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శివరాత్రి సందర్భంగా యాత్రికుల కోసం శనివారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి ఆలయంలోకి ప్రవేశానికి అవకాశం కల్పించామన్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే శనిత్రయోదశి కూడా కలిసి ఉండుట వలన రాహుకేతు పూజలు జరిపించుకొనుటకు ఉదయం ఐదు గంటల నుంచి అవకాశం ఉందన్నారు. ఈనెల 21 సాయంత్రం వరకూ ఆలయంలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, చివరిరోజున సాయంత్రం గ్రామోత్సవం, వసంతోత్సవం, స్వామివారికి, అమ్మవారికి తెప్పోత్సవంలో శివరాత్రి ఉత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు విశేషంగా పాల్గొనాలని ఆయన కోరారు.

జాబ్ మేళా ఇంటర్వ్యూలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీదేవి

మేడికొండూరులో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌ల్లో గురువారం మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రముఖ కంపెనీల భాగస్వామ్యంతో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్యప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. ఇంజనీరింగ్ చదివిన వారికంటే ప్లంబర్ మేస్త్రీలకు ఎక్కువ ఆదాయం వస్తుందన్నారు.ప్రైవేటు రంగంలో కూడా ఎన్నో అద్భుతాలు సృష్టించడంతో పాటు ఎంతో ఎత్తుకు ఎదిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి ఒకే వేతనం స్థిరీకరణ చెంది ఉంటుందని, ప్రైవేటు ఉద్యోగికి ఎన్నో అవకాశాలు వస్తాయన్నారు. ఆడపిల్లలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో సమాన హక్కుల కోసం పోరాటం చేస్తున్నారని అదే తరహాలో ఉద్యోగాన్ని సాధించడం కోసం కూడా జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు ఈ-కేవైసీ చేయించండి

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండల పరిధిలోని రైతులు, కౌలు రైతులు రబీ పంటలకు సంబంధించిన క్రాప్ బుకింగ్ , ఈ- కేవైసీ చేయించుకోవాలని తహశీల్దార్ కే.మల్లేశ్వరి కోరారు. మండల పరిధిలో పంట భూములు ఉన్న రైతులు తాము నివసిస్తున్న మండలంలోని ఏ గ్రామంలో అయినా భూమిశిస్తూ, నీటి తీరువా సచివాలయంలో వెంటనే కట్టవలసిందిగా కోరారు.

రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి : టిడిపి

ప్రజాశక్తి - తుళ్లూరు

వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని టిడిపి నాయకులు విమర్శించారు.గురువారం మందడంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. నాయకులు,కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి టిడిపిని బలపరచాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్,ధనేకుల సుబ్బారావు,చేకుర్తి రవి,గడ్డం మార్టిన్, వై నాగమల్లేశ్వరి,బిప్రియాంక,అంకం సువర్ణ కమల పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు, ఇన్‌సెట్‌లో శివకోటేశ్వరరావు ఫైల్

టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు శివకోటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని మహానాడుకు చెందిన టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు చింతగుంట్ల శివకోటేశ్వరరావు (శివుడు47) గురువారం గుండెపోటుతో మృతిచెందారు. శివకోటేశ్వరరావు మృతదేహాన్ని మంగళగిరి నియోజకవర్గ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణాధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, స్థానిక నాయకులు బి.రామకృష్ణ, కుసుమకుమారి పలువురు ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళలర్పించారు. అలాగే, శివుడు మృతిపై సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కొట్టే కరుణాకర్‌రావు, నాయకులు ఎస్‌కె.బాషా సిఐటియు నాయకులు నారిన నాగేశ్వరావులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

గ్రామంలోని బోరింగు పంపు వద్ద ఖాళీ బిందెలు పట్టుకుని తమ సమస్యను చెబుతున్న మహిళలు

కొండజాగర్లమూడిలో నీటి కటకట

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తమకు నీరు సరిగా అందడం లేదని మండలంలోని కొండజాగర్లమూడి గ్రామస్తులు ఆవేదనకు గురవుతున్నారు. ఈ మేరకు పలువురు మహిళలు గ్రామంలో గురువారం తమ సమస్యను వివరించారు. తుమ్మలపాలెం పంచాయతీ పరిధిలోని కొండ జాగర్లమూడిలో 120 ఇళ్లు ఉండగా వీరంతా ఎస్సీలే. వీరిలో 40 ఇళ్లకే పంచాయతీ నీటి కుళాయిలు ఉన్నాయి. తుమ్మలపాలెంలోని ట్యాంక్ నుండి పైప్‌లైన్ ద్వారా ఈ గ్రామానికి నీరు సరఫరా చేస్తున్నారు. అయితే నీరు సరిపడా సరఫరా చేయకపోవడంతో కుళాయిల్లోకి సరిగా రావడం లేదని, దీంతో కొంతమంది తమ కుళాయిలకు మోటార్ల ద్వారా నీరు పట్టుకుంటున్నారని చెప్పారు. ఈ కారణంతో మిగతావారికి అసలు నీరే రావడం లేదని రెండు బిందెల నీరు పట్టుకోవడానికే కష్టమవుతోందని చెప్పారు. మరోవైపు గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఓవర్‌హెడ్ ట్యాంక్ ఉండగా దాని నుండి కొంతమంది నీరు తెచ్చుకుంటూ ఉంటారు. అయితే ఆ ట్యాంకు మోటారు నాలుగు రోజులుగా పనిచేయడం లేదని, దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. తాగునీటి సమస్యలపై సర్పంచ్, ఎంపిటిసి పట్టించుకోవడం లేదని, కనీసం తాగడానికి కూడా లేకపోవడంతో బోర్ల ద్వారా తెచ్చుకోవాల్సి వస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని కొండెపాడులో ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించడానికి వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి కేశవరెడ్డికి ఈ విషయం తెలిసి అధికారులతో మాట్లాడారు. తాగునీటి సరఫరా పంచాయతీ బాధ్యతని, ట్యాంకర్ ద్వారా అయినా సరఫరా చేయాలని చెప్పారు. ఇదిలా ఉండగా ఈ సమస్య తన దృష్టికి రాలేదని, సత్వరమే పరిష్కరిస్తామని సర్పంచ్ అన్నారు.

సందర్శకులకు సకల ఏర్పాట్లు

- రూ.5.10 కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి
- కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై పల్నాడు కలెక్టర్‌తో కలిసి పరిశీలన

ప్రజాశక్తి - నరసరావుపేట

కోటప్పకొండలో శాశ్వత ప్రాతిపదికన రూ.5.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. తెలిపారు. ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గురువారం సందర్శించారు. అనంతరం తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే సందర్శకులకు సదుపాయాలన్నీ కల్పించామని, చెప్పారు. కొండపై రూ.2 కోట్లతో నిత్యాన్నదాన మండపాన్ని చిలకలూరిపేటకు చెందిన తేళ్ల శ్రీధర్, సుధీర్ సహకారంతో నిర్మించామన్నారు. రూ.70 లక్షలతో స్త్రీ, పురుషులకు వేర్వేరుగా విశ్రాంతి కోసం డార్మెటరీ సౌకర్యం ఏర్పాటు చేశామని, ఆలయ ప్రధాన మార్గం చుట్టూ రూ.40 లక్షలతో శాశ్వత ప్రాతిపదికన రేకుల షెడ్డు నిర్మించామని చెప్పారు. టిటిడి నిధులతో 20 ఏళ్ల క్రితం నిర్మించిన ఆనందవల్లి అతిథి గృహాన్ని రూ.80 లక్షలతో ఆధునికీకరించామని చెప్పారు. అందరూ ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా క్యూలైన్లను ఏర్పాటు చేశామని, తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు, పాలు వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుణాళ్లకు 25-30 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నామని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని చెప్పారు. కొత్తగా ఈ ఏడాది బ్రహ్మకుమారి ఈశ్వరి సమాజ సౌజన్యంతో దేశంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రాల నమూనాలను సేకరించి సందర్శనకు ఉంచామని చెప్పారు. అనంతరం కోటప్పకొండ క్రింద జలవిహార్ వద్ద కపలవాయి విజయ్ కుమార్, వేదాంత హాస్పిటల్స్, శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన లక్ష్మీవిజయం కళావేదికను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్, డిఆర్‌ఒ వినాయకం, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహుదూర్, ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, సూపరింటెండెంట్ శివనాగిరెడ్డి, ప్రత్యేకాధికారి సుధాకర్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారి ఓబుల నాయుడు, తహశీల్దార్ రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కళావేదిక శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శివశంకర్ తదితరులు

ఉత్సాహంగా కొనసాగుతున్న విజ్ఞాన్ మహోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్ రెండోరోజు సందడిగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ డైరెక్టర్ వెంకీ అట్లూరి మాట్లాడుతూ జీవితంలో కష్టపడి పని చేసిన వారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని అన్నారు. కలల సాకారానికి అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు అలవడ తాయన్నారు. ఇది సాధించలేనేమో.. అనే భయం, సందేహాలకు ఎప్పుడూ తావివ్వొద్దని విద్యార్థులకు సూచించారు. డబ్బుతో సాధించలేనివి ప్రేమ, మన్నింపు, ధైర్యంతో సాధించవచ్చని అన్నారు. అనంతరం హీరోయిన్ సంయుక్త మీనన్ మాట్లాడారు. ఇదిలా ఉండగా పోటీల్లో విద్యార్థులు నువ్వానేనా అన్నట్లు తలపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలు, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సోలో సాంగ్స్, లఘు నాటికలు, రెట్రో డాన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జానపద, శాస్త్రీయ నృత్యాలు అలరించాయి. కల్చరల్స్, లిటరరీ, ఫైన్‌ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్లు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో సెల్ఫీల సందడి చేస్తున్న నటి సంయుక్త మీనన్

ఖోఖోలో తలపడుతున్న క్రీడాకారిణులు, పురుషుల విభాగంలో కబడ్డీ మ్యాచ్ (ఇన్‌సెట్)

హీరో కార్తికేయ సందడి..

విజ్ఞాన్ మహోత్సవ్-2కే23లో ప్రముఖ సినీ హీరో కార్తికేయ గురువారం తన 'బెదురులంక 2012' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా సందడి చేశారు. కార్తికేయతో పాటు హీరోయిన్ నేహాశెట్టి పాల్గొన్నారు. కార్తికేయ మాట్లాడుతూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలంటే గ్రాడ్యుయేషన్ సమయయే సరైనదన్నారు. కష్టపడి ఉన్నత స్థానాలను అధిరోహిస్తే ఇదే మహోత్సవ్ కార్యక్రమానికి మీరు ముఖ్య అతిథిలుగా రావొచ్చని చెప్పారు. ఆ దిశలో విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు.

తెనాలిలో నటుడు కార్తికేయ సందడి

ప్రజాశక్తి తెనాలి : తెలుగు సినీ హీరో కార్తికేయ గురువారం పట్టణంలో సందడి చేశారు. త్వరలో విడుదల కానున్న బెదురులంక 2012 చిత్రం ప్రమోషన్‌లో భాగంగా తెనాలి వచ్చిన ఆయనకు అభిమానులు ఘనస్వాగతం పలికారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని గౌతమ్ గ్రాండ్ హోటల్ వద్ద కార్తికేయ చిత్రంతో కూడిన 60 గల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ప్రత్యేక వాహనంలో వచ్చిన ఆయన అభిమానులకు అభివాదం చేశారు. ఆయనతో పలువురు సెల్ఫీలు తీసుకున్నారు. జంపని మనోజ్ వి కరీం, జంపని కెల్విన్, సింధు ఫ్రెండ్స్ సర్కిల్ బృందం పాల్గొన్నారు.

నా జీతం డబ్బులిస్తా.. దారి వేయండి..

జగనన్న కాలనీ పరిశీలనలో అధికారులపై డిపిఒ అసంతృప్తి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని కొండేపాడులో జగనన్న కాలనీని గురువారం పరిశీలించిన మండల ప్రత్యేకాధికారి అయిన జిల్లా పంచాయతి అధికారి (డిపిఒ) కేశవరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన జీతం డబ్బులిస్తానని, దానితో రహదార్లు సరి చేయాలని అధికారులకు చురకంటించారు. ఇక్కడ నిర్మాణాల పురోగతి ఏమీ బాగోలేదని, మెటీరియల్ తెచ్చుకోవడానికి సరైన దారులు లేకుండా లబ్ధిదార్లు నిర్మాణాలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. 30 మంది లబ్ధిదార్లకుగాను 19 మందే పనులు మొదలు పెట్టారని, అది కూడా పునాది దశ దాటి కదలడం లేదని అన్నారు. చిన్న పొక్లెయినర్‌ను పెట్టి గంట పని చేస్తే సరిపోతుందని, అది కూడా చేయలేరా? అని అన్నారు. ఆ పనీ చేయలేకుంటే తన జీతం నుండి డబ్బులిస్తానని, ఆ పని చేయించాలని చెప్పారు. కాలనీని తాను మళ్లీ పరిశీలిస్తానని, అప్పటిలోగా పురోగతి ఉండాలని ఆదేశించారు. పరిశీలనలో ఎంపిడిఒ శ్రీరమ్య, ఇఒఆర్‌డి ఎం.మోషే, గృహ నిర్మాణ శాఖ ఎఇ సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకట్ పాల్గొన్నారు.

కాలనీని పరిశీలిస్తున్న డిపిఒ కేశవరెడ్డి తదితరులు

క్రికెట్ పోటీల్లో ఆర్‌విఆర్ అండ్ జెసి విజయం

ప్రజాశక్తి-గుంటూరు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఇటీవల బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఎఎన్‌యు అంతర్ కళాశాలల క్రికెట్ పోటీల్లో ఆర్‌విఆర్ విద్యార్థులు విజేతలుగా నిలిచి రోలింగ్ ట్రోఫీని కైవసం చేసుకున్నారన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎం.సత్యనారాయణ, ఎన్.శివాజీ, ఎ.శ్యామ్‌ప్రకాష్ ఎఎన్‌యు జట్టుకు ఎంపికయ్యారని, బెంగుళూరు రెవా యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ పోటీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన వారిని కాలేజి యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించింది. అభినందించిన వారిలో కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.గౌరీశంకర్ ఉన్నారు.